



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 1 మే 2025 పేజీలు 8




## ఏపీలో చక్కటి హజ్‌హౌస్ నిర్మిస్తాం

- హజ్ యాత్రికులకు అత్యుత్తమ సేవలు అందిస్తాం
- ఏపీ హజ్ కమిటీ నూతన చైర్మన్ షేక్ హసన్ బాషా

వివరాలు 2లో

ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# పీఎం పర్యటనకు ఏర్పాట్లు



- పటిష్ట సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** ఈ నెల 2న అమరావతి రాజధాని పునః ప్రారంభ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పటిష్ట సమన్వయంతో కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజ యవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు సమావేశమై కార్యక్రమానికి చేస్తున్న ఏర్పా ట్లపై చర్చించారు. బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకునేందుకు అందు బాటులో ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు చేస్తున్న ఏర్పాట్లు, అతిథులకు వసతి, ప్రయాణ ఏర్పాట్లు తదితరాలపై మిగతా 7లో...

## దేవినేని ఇంట పెళ్లిసందడి




వివరాలు 8లో

- అంగరంగ వైభవంగా మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుని వివాహం
- నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు వేంచేసిన అతిరథమహారథులు



వివరాలు 2లో

కార్మిక లోకం సంక్షేమమే...

## సీఎం చంద్రబాబు లక్ష్యం

మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

మెగా డీఎస్సీలో భాగంగా

## క్రీడా కోటా నోటిఫికేషన్ విడుదల

- 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలు క్రీడా కోటా కింద భర్తీ
- రవాణా, యువజన, క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

3

(మొదటిపేజీ తరువాయి)



## కార్మిక లోకం సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటన విడుదల చేశారు. "కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఉచిత ఇసుకవిధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారింది. పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు..అయితే గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ.. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్మిక లోకానికి అండగా వుంటుంది". అని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ఏపీలో చక్కటి హజ్‌హౌస్ నిర్మిస్తాం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీలో చక్కటి హజ్‌హౌస్ నిర్మిస్తామని ఆంధ్ర ప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా అన్నారు. ఏపీ హజ్ కమిటి మొదటి సమావేశం, ఛైర్మన్ ఎన్నిక విజయవాడలోని హజ్ కమిటీ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా హజ్ కమిటీ నూతన ఛైర్మన్ గా ఎన్నికైన షేక్ హసన్ బాషా మాట్లాడుతూ మన రాష్ట్రం హజ్ కమిటీ లేదని, హజ్ హౌస్ లేదని, మా కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు సేవా భావంతో అత్యుత్తమ సేవలను అందిస్తామని హామి ఇచ్చారు. హజ్ కమిటీ ఛైర్మన్‌గా నాకు అవకాశం ఇచ్చిన ఆ దైవానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ అందరూ బలపరచిన షేక్ హసన్ బాషాను ఏకగ్రీవంగా ఛైర్మన్‌గా ఎన్నిక అవ్వడం అభినందనీయమన్నారు. మా కమిటీ ఆధ్వర్యంలో దేశంలోనే ఆదర్శ హజ్ కమిటీగా నిలపటానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. హజ్ యాత్రికుల కు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. హజ్ కమిటీ ఛైర్మన్ ఎన్నిక ఎలక్షన్ ఆఫీసర్, మైనార్టీ సంక్షేమ శాఖ, డిప్యూటీ సెక్రటరీ ఎల్. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. మొత్తం 13 మంది సభ్యులలో, 10 మంది సభ్యులు సదరు సమావేశానికి హాజర య్యారు. మొదట పఠాన్ ఖాదర్ అలీ ఖాన్ ఛైర్మెన్ అభ్యర్థిగా షేక్. హసన్ బాషాను ప్రతిపాదించగా, మీర్జా ఆబిద్ హుస్సేన్ బేగ్ ఆ ప్రతిపాదనను బలపర్చడం జరిగింది. దీనికి మద్దతుగా మిగిలిన సభ్యులు అందరూ తమ ఆమోదాన్ని తెలిపారు షేక్ హసన్ బాషా ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎల్. సుధాకర్ రావు ప్రకటించడం జరిగింది. అనంతరం సభ్యులు ఛైర్మన్ షేక్. హసన్ బాషాను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాదికారి ఎస్. ఎం.డి.గౌస్ పీర్, ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**

**డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.జి.వి.సరిత**



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి బుధవారం పదవీ విరమణ చేసిన 11 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాటిఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి.కె.జి.వి.సరిత, ట్రాఫిక్ డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

సి.పి.ఓ సూపరిండెంట్ పి.వి.రమణ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ అబ్దుల్ కలామ్, సి.ఎస్.బి. సబ్ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణం రాజు, మూడవ ట్రాఫిక్ పి.ఎస్. సబ్ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస రావు, సూర్యరావు పేట పి.ఎస్. సబ్ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణ, సి.సి.ఆర్.బి. సబ్ఇన్స్పెక్టర్ కె.వి. డి.మల్లేశ్వరి, మూడవ ట్రాఫిక్ పి.ఎస్. అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఏ.రామరావు, సి.సి.ఆర్.బి. అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ సి.హెచ్.కృష్ణారెడ్డి, పి.సి.ఆర్. హెడ్ కానిస్టేబుల్ ఎల్.విజయ రాజు, సి.టి.సి హెూంగార్డు డి. శ్రీనివాస రావు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌హెూంగార్డు ముల్లంగి సుబ్బులు పదవీవిరమణ పొందారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.కె.జి.వి.సరిత, ట్రాఫిక్ డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు , ఎ. ఓ. సునీత , ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, వెలగపుడిలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖుల పర్యటన సందర్భంగా కార్యక్రమమునకు వచ్చు వాహనములకు ట్రాఫిక్‌ను సక్రమంగా క్రమబద్ధీకరించడానికి వీలుగా సాధా రణ ప్రజల సమాచారం కోసం దీని ద్వారా ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ తెలియజేస్తుంది. 02-05-2025 ఉదయం 5.00 గంటల నుండి సాయం త్రం 10 గంటల వరకు, క్రింది విధముగా ట్రాఫిక్ మళ్లింపులు జరుపబడును.

**వీవీఐపీ & వీఐపీలు, ప్రముఖ వ్యక్తులు, నాయకులు:** నోవోటల్ హెూటల్ నుండి మహానాడు జంక్షన్, రమేష్ హాస్పిటల్ జంక్షన్, బెంజ్ సర్కిల్ వద్ద కుడివైపుకు తిరిగి ఎంజీరోడ్ మీదుగా పీసీఆర్ జంక్షన్, పీసీఆర్ ఫ్లైఓవర్, వినాయక టెంపుల్, సీతమ్మవారి పాదాలు అండర్ పాస్, ప్రకాశం బ్యారేజి మీదుగా సభా ప్రాంగణమునకు వెళ్ళవలెను.

**భారీ వాహనములు, లారీల మళ్లింపులు :** అన్ని భారీ వాహనములు, లారీలను 02-05-2025 ఉదయం 05:00 గంటల నుండి సాయంత్రం 10.00 గంటల వరకు, ఈ క్రింద సూచించిన విధముగామళ్ళించడం జరుగుతుంది.

1. గుంటూరు నుండి విశాఖపట్నం వైపునకు వెళ్ళు భారి వాహనములు, మధ్యతరా వాహనములు బుడంపాడు క్రాస్ వద్ద నుండి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, పెనుముడి బ్రిడ్జి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

2. విశాఖపట్నం నుండి చెన్నై వెళ్ళు భారి వాహనములు, మధ్యతరా వాహనములు హనుమాన్ జంక్షన్ వద్దనుండి మళ్ళించి గుడివాడ, పామర్రు, అవనిగడ్డ రేపల్లె, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా వెళ్ళవలెను.

3. చెన్నై నుండి విశాఖపట్నం వెళ్ళు భారి వాహనములు, మధ్యతరా వాహనములు త్రోవగుంట వద్ద మళ్ళించి చీరాల, బాపట్ల, రేపల్లి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు భారి వాహనములు, మధ్యతరా వాహనములు మేదర మెట్ల వద్ద మళ్ళించి అద్దంకి, పిడుగురాళ్ళ, నడికుడి, దామచర్ల మిర్యాలగూడ, నార్కేటపల్లి మీదుగా వల్లవలెను

**కార్యక్రమమునకు వచ్చు వాహనములు**

**(బస్సులు, కార్లు,, ఇతర వాహనములు) మళ్ళింపులు.**

1. ఏలూరు జిల్లా ప్రాంతముల నుండి వచ్చు బస్సులు (350) వారికి ఇచ్చిన జి.పి.యస్ రూటు ప్రకారము రూటు-1 చిన్నఅవుటు పళ్ళి వద్ద పచ్చిమ బైపా స్ మీదుగా ముస్తాబాద్ వరకు వెళ్ళి అక్కడ సర్వీస్ రోడ్ లోకి దిగి ఎడమ వైపుకు దిగి నున్న బైపాస్ మీదుగా మన గ్రామం జంక్షన్ వరకు వచ్చి ఇన్నర్ రింగ్ రోడ్ మీదుగా కంఢ్రిక జంక్షన్, పైపుల రోడ్ వద్ద కుడివైపుకు తిరిగి వై.వి రావు ఎస్టేట్ పాముల కలువ వద్ద వెస్ట్ బైపాస్ సర్వీస్ మీదుగా నల్లకుంట అం డర్ బైపాస్ బ్రిడ్జి, కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగన మునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ -6 లో పార్క్ చేసు కొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

2).ఏలూరు జిల్లా, కైకలూరు, కలిదిండి, మందవల్లి , ముదినేపల్లి, నుండి వచ్చు 60 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 ప్రకారం బందరు రోడ్డు పై బెంజ్ సర్కిలు వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి , వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి, ఎన్ఆర్ఐ వరకూ వెళ్ళి, ఎరు బాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొ నవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

3. కృష్ణా జిల్లాకు చెందిన 620 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 బందర్ రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్ వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి, వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి , ఎన్ఆర్ఐ వరకూ వెళ్ళి , ఎరుబాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొనవలెను.

అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గం లో రావలెను.

అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

4. యన్.టి.ఆర్.జిల్లా గ్రామీణ ప్రాంతములకు చెందిన జగ్గయ్య పేట, నందిగామ, మైలవరం, తిరువూరు నియోజక వర్గముల నుండి వచ్చు 390 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-1 ప్రకారము ఇబ్రహింపట్నం రింగ్ మీదుగా నల్లకుంట వద్ద ఎడమవైపు తిరిగి పచ్చిమ బైపాస్ సర్వీస్ రోడ్ లోకి వెళ్ళి 'యు టర్న్" తిరిగి వెస్ట్ బైపాస్ వంతెన మీదుగా కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగనమునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ -6 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

5. యన్.టి.ఆర్.జిల్లా అర్బన్ ప్రాంతము అనగా విజయవాడ నగరము నుండి పార్టు-1 ప్రాంతములకు చెందిన 130 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 ప్రకారము బెంజ్ సర్కిలు వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి , వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి ,ఎన్ఆర్ఐ వరకూ వెళ్ళి , ఎరుబాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

6). యన్.టి.ఆర్.జిల్లా అర్బన్ ప్రాంతము అనగా విజయవాడ నగరము నుండి పార్టు-1 ప్రాంతములకు చెందిన 120 బస్సులు వారికి ఇచ్చిన జి.పి. యస్. రూటు-1 ప్రకారము పైపుల రోడ్ వద్ద కుడివైపుకు తిరిగి వై.వి రావు ఎస్టేట్ పాముల కలువ వద్ద వెస్ట్ బైపాస్ సర్వీస్ మీదుగా నల్లకుంట అండర్ బైపాస్ బ్రిడ్జి, కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగనమునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ -6 లో పార్క్ చేసుకొ నవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

7.విశాఖపట్నం నుండి భారి, ఇతర భారి వాహనములు పొట్టి పాడు టోల్ ప్లాజా వద్ద కార్యక్రమం, వరకు నిలిపి వేయబడును.

8.హైదరాబాద్ నుండి భారి, ఇతర భారి వాహనములు ఇబ్రహింపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద కార్యక్రమం ముగియు వరకు నిలిపి వేయబడును. కావున ప్రజలు కార్యక్రమమునకు వచ్చు కార్యకర్తలు, నాయకులు పై సూచించబడిన మార్గములో అమరావతి పునర్నిర్మాణ కార్యకమమునకు వెళ్ళి తెరిగి భద్రముగా వారి గమ్య స్థానములకు చేరుకోవలసినడిగా విజ్ఞప్తి చేయడమైనది.

# మెగా డీఎస్సీలో భాగంగా క్రీడా కోటా నోటిఫికేషన్ విడుదల

**మెగా డీఎస్సీలో 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలు క్రీడా కోటా కింద భర్తీ**

**రాత పరీక్ష లేకుండా సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక**

**స్పోర్ట్స్ కోటా కింద అర్హులైన అభ్యర్థులు మే 2 నుండి 31వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి**

**క్రీడా శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**రవాణా, యువజన, క్రీడాశాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారు. ఇది ఒక సమర్థ సమాజ నిర్మాణానికి మూల స్తంభం. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడాప్రాధికార సంస్థ మెగా డీఎస్సీ-2025 లో భాగంగా 3శాతం క్రీడా కోటా నోటిఫికేషన్ ను విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభకు న్యాయమైన గుర్తింపు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ముఖ్యమైనదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన క్రీడాకారులకు 3% హారిజాంటల్ రిజర్వేషన్ కల్పిస్తూ, ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వివరించారు. మెగా డీఎస్సీలో విడుదల చేసిన 16,347 పోస్ట్లల్లో క్రీడా కోటా క్రింద 421 పోస్టులను స్పోర్ట్స్ కోటా క్రింద కేటాయించడమైనది మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ కోటాకు ఎంపికను పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నిష్పక్షపాతంగా కేవలం అర్హులందరికీ న్యాయం జరిగిలా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడాకారులను కనీసం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. అలాగే ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఇన్సెంటీవ్లు అందిస్తామని తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మెగా డీఎస్సీకి అర్హులైన క్రీడాకారులు మే 2 నుండి మే 31 వరకు https://sports.ap.gov.in, https://sportsdsc.apcfss.in వెబ్సైట్లలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

మెగా డీఎస్సీలో క్రీడా కోటా క్రింద ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ పాఠశాలల్లో 333 పోస్టులు, మున్సి పల్, కార్పొరేషన్ పాఠశాలల్లో 30 పోస్టులు, ఏపీ ట్రైబల్ వెల్ ఫేర్ ఆశ్రమ్ పాఠశాలల్లో 22 పోస్టులు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2 పోస్టులు, ఏపీ మోడల్ పాఠశాలల్లో 4 పోస్టులు, ఏపీ సోషల్ వేల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశా లల్లో 7 పోస్టులు, ఏపీ గురుకుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 23 పోస్టు లు కేటాయించినట్లు వివరించారు. క్రీడలలో ప్రతిభ చూపిన యువతకు ఇది ఒక అపూర్వ అవకాశం. స్థిరమైన జీవితం, గౌరవం, ఉద్యోగ భద్రత లభించే దుకు ఇది మార్గం" అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ గిరీష, శాప్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వివాహిత మృతి

**కంచికచర్ల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** కీసర గ్రామంలో ఫ్యానుకు ఉరేసుకొని వివాహిత మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మృతురాలు భర్త పసుపులేటి శ్రీను కేసర్ల వాటర్ ప్లాంట్ నడుపుతూ ఉంటాడు. వీరికి 7 నెలల బాలుడు ఉన్నాడు. కుటుంబ కలహాలే ఆమె మృతికి కారణమని తెలిసింది. స్థానిక ఎస్సై బి రాజు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ రక్షణ నిధికి చిరువ్యాపారి నాగేంద్రబాబు విరాళం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** కాశ్మీర్లో ఉగ్రవాద దాడి నేపధ్యంలో చల్లపల్లి బస్టాండ్ సెంటరులో టిఫిన్ బండి నడుపుతున్న చిరువ్యాపారి యామా నాగేంద్రబాబు జాతీయ రక్షణ నిధి (నేషనల్ డిఫెన్స్ ఫండ్)కి రూ.10వేల విరాళం అందజేశాడు. ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులు మృతిచెందటం తననెంతో ఆవేదనకు గురిచేసిందని నాగేంద్రబాబు తెలిపాడు. దేశ రక్షణ కోసం సైనికులు ఎంతగానో శ్రమిస్తున్నారనీ, ప్రస్తుత పరిస్థితుల్లో వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిన అవసరముందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తనవంతుగా నేషనల్ డిజాస్టర్ ఫండ్ ఖాతాకు ఆన్లైన్ ద్వారా రూ. 10వేల 110లను పంపి దేశభక్తిని చాటుకున్నాడు.



## వెంకయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులో ఇటీవల అనారోగ్యానికి గురైన పామర్తి వెంకయ్య నాయుడును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెంకయ్య నాయుడును కుమార్ రాజా బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల కేంద్రాల అభివృద్ధికి కృషి..

**కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు**



**గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** పాడి రైతులతోపాటు పాల కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. గన్నవరం మండలం గోపవరపు గూడెంలో ఐదు లక్షల రూపాయలతో కొత్తగా నిర్మించిన పాల కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే, యూనియన్ జిల్లా డైరెక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ.. గ్రామాల్లో వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తుందన్నారు. మేలు జాతి పశువుల పోషణ ద్వారా పాల ఉత్పత్తిని పెంచవచ్చు అన్నారు. పాలు పెరిగితే ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. పాడి రైతులకు కృష్ణ మిల్క్ యూనియన్ ద్వారా ప్రతి ఏడాది లక్షల రూపాయలు బోనస్ అందిస్తున్నామని, ఈ ఒక్క గోపవరపు గూడెం లోనే 8 లక్షల రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పాడి రైతుల కుటుంబాలకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా డైరెక్టర్ దాసరి వెంకట బాలవర్ధన రావు మాట్లాడుతూ.. గ్రామాలలో పాల కేంద్రాలు సొంత భవనాలను అందుబాటులోకి తెచ్చుకోవడం ద్వారా బలోపేతం కావడానికి అవకాశం ఉంటుందన్నారు. జీరో తో మొదలైన గోపవరపు గూడెం పాలకేంద్రం క్రమంగా అభివృద్ధి చెంది సొంతంగా ఐదు లక్షల రూపాయలతో పాల కేంద్రం నిర్మించుకోవడం అభినందనీయం అన్నారు. పాడి రైతుల జీవితాల్లో మార్పు కోసం కృష్ణ మిల్క్ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని చెప్పారు. ఎన్ని ప్రైవేట్ సంస్థలు వచ్చిన మిల్క్ యూనియన్ తట్టుకొని ముందుకు వెళుతున్నారు. పాడి రైతులు అందగా ఉండడమే అందుకు కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ పలగాని కొండలరావు, గోపవరపు గూడెం పాలకేంద్రం అధ్యక్షులు నల్లూరు వెంకట శివప్రసాద్, డైరెక్టర్లు చిట్టినేని కోటేశ్వరరావు, తరిగొప్పల శ్రీనివాసరావు, బి తెరేజి రాజు, పసుపులేటి సుబ్బారావు, రూట్ మేనేజర్ యశ్వంత్, రూట్ సూపర్వైజర్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మే1 నుండి విద్యుత్ అంతరాయం

**వినియోగదారులు సహకరించాలి**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏపీ ట్రాన్స్కో 220 కె.వి నున్న, గుడివాడ ట్రాన్స్కో లైన్ల ఆధునీకరణలో సాంకేతిక మరమత్తులు చేయవలసి ఉన్నందున మే ఒకటవ తేదీ గురువారం నుండి 31 తేదీ వరకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పనులు నిర్వహించేందుకు ఏపీ ట్రాన్స్కో ప్రణాళిక బద్ధంగా సమాయత్తమైందని ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువలన 220 కెవి విద్యుత్ ఉపకేంద్రం గుడివాడలో ఒక సర్క్యూట్ విద్యుత్ సరఫరాని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరుగు తుందని, దీని వలన సాధారణ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం జరగకుండా ప్రత్యాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని, తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే మాత్రం 220 కె.వి అండ్ 132 కెవి విద్యుత్ ఉప కేంద్రాలకు అనగా 220 కె.వి గుడివాడ ఉపకేంద్రము 132 కెవి పా మర్రు మచిలీపట్నం అవనిగడ్డ చిగురుకోట ఉప కేంద్రాలు ఆ ప్రాంత పరిస రాలకు విద్యుత్ సరఫంలో అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులందరూ విషయం గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## డీఎస్సీలో ఒక జిల్లాకు ఒకే పేపర్ పెట్టండి : డివైఎఫ్ఐ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పరీక్షల్లో ఒక జిల్లాకు ఒకే పేపర్ పెట్టాలని, అభ్యర్థులు చదువుకోడానికి తగిన సమయం ఇవ్వాలని, రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి 47కు పెంచాలని కోరుతూ కృష్ణా జిల్లా అవనిగడ్డలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ నిరుద్యోగులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న మెగా డీఎస్సీ ఎక్కువ మంది నిరుద్యోగులను విస్మరించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీలో ఒక జిల్లాకు ఒకే పేపర్ పెట్టడం వల్ల సమన్యాయం జరుగుతుందని తెలిపారు. నర్మాలైజేషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర ద్రోహం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలోనే నర్మా లైజేషన్లో అవినీతి జరిగిందని తెలిపారు. డీఎస్సీ పరీక్ష నిజాయితీగా నిర్వహించాలని కోరారు. సిలబస్ విస్తృతి రీత్యా డీఎస్సీ అభ్యర్థులు చదువుకోడానికి తగిన సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున డీఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, డీఎస్సీ అభ్యర్థులు శ్రీను, అయ్యప్ప, చంద్ర, జానకి రామ్, రాజు, హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడ్లవల్లేరులో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలో యన్టీఆర్ భరోసా పెన్షన్స్ మే నెలకు గాను 6952 పెన్షన్స్ రూ.3,01,87,000 రిలీజ్ చేయబడినవని, మే 1వతేదీ ఉదయం 7 గంటల నుంచి మండలంలోని సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు పెన్షన్స్ పంపిణీ చేయడం జరుగుతుందని గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.విజయసారధి తెలిపారు.

## ఏసు బోధనలు ప్రతి ఒక్కరికి ఆచరణీయం




**పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** శాంతి, ప్రేమలకు నిర్వచనం అయిన ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు మండల పరిధిలోని పెద్దమద్దాలి గ్రామంలో జరిగిన క్రీస్తు సువార్త మహాసభలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సేవ చేస్తున్న వారందరికీ ఆ దేవదేవుని ఆజ్ఞ ఉండటం వల్లే సాధ్యమైందన్నారు. ఎవరు ఏమి చేయాలో పైనున్న ఆ దేవదేవుడు నిర్ణయిస్తాడని అందుకనుగుణంగానే మానవులు తమ జీవితాలను కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సువార్త సభల నిర్వాహకులు ఎమ్మెల్యే కుమార్ రాజాను ఘనంగా సత్కరించారు. ఈ సువార్త సభలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# క్యాపిటల్ సినిమాస్‌లో విక్టరీ క్లాస్ స్క్రీన్ ప్రారంభం

### నేటి నుండి హిట్ సినిమాతో బుకింగ్






**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరంలోని ట్రెండ్ సెట్ మాల్‌లో గల క్యాపిటల్ సినిమాస్‌లో 8వ స్క్రీన్ విక్టరీ క్లాస్‌ను బుధవారం సాయంత్రం శాసన సభ్యులు గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో వినోదం కోసం క్యాపిటల్ సినిమాస్ మంచి స్క్రీన్స్‌తో సినీ వినోదాన్ని అందిస్తుందని అన్నారు. సినిమా చూసేందుకు చక్కటి సౌకర్యాలతో పాటు లగ్జరీ గా ఉండేందుకు స్క్రీన్ 8 ను విక్టరీ క్లాస్ పేరుతో ప్రారంభించడం అభినందనీయని అన్నారు. అలంకార థియేటర్ అధినేత అలంకార ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా థియేటర్ లో అన్ని సీట్లు రిక్లైనర్‌గా ఏర్పాటు చేసింది విజయవాడలోని క్యాపిటల్ సినిమాస్ ఒక్కటే నాని అన్నారు. విక్టరీ క్లాస్‌లో 98 రిక్లైనర్ సీట్లు ఉన్నాయని, అతి పెద్ద స్క్రీన్తో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మే 1 వ తేదీ నుండి హిట్ సినిమా తో థియేటర్ ప్రారంభమవుతుందని అన్నారు. విక్టరీ స్క్రీన్ నుండి క్యాపిటల్ సినిమాస్ లోని అన్ని రిక్లైనర్స్ కు కనెక్టివిటీ ఉండే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ మూవీస్ కృష్ణా జిల్లా డిస్ట్రిబ్యూటర్ భగవాన్, క్యాపిటల్ సినిమాస్ జనరల్ మేనేజర్ లోకేష్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ షరాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## నరసింహస్వామి దేవస్థానంలో స్వామివారికి మహా పూర్ణాహుతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జలాల్ పేట నరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి గర్భగుడి పునర్నిర్మాణ అనంతరం పుణ్యాహవాచనం, కళావాహనం, ప్రధమచలం దేను దర్శనం, మహా పూర్ణాహుతి, నరసింహస్వామి కళ్యాణం కార్యక్రమాలు రిత్వికుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమంలో అతిథిగా కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య, టీడీపీ నాయకులు వాలిశెట్టి తిరుమల రావు, టీడీపీ మాజీ కౌన్సిలర్ బొడ్డు శీను, భక్తులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ చొరవతో వంతెనలకు నూతన సొబగులు



**గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో జాతీయ రహదారి పైన ఉన్న వంతెనలకు నూతన శోభ సంతరించుకోనుంది. రామవరప్పాడు నుండి బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామం వరకు గతంలో టీడీపీ ప్రభుత్వం ఉండగా ఎంతో అందంగా, సుందరంగా ఉండే జాతీయ రహదారిని గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేయడంతో అధ్వాన్నంగా తయారైంది. దీనికి తోడు పలు గ్రామాల్లో వ్యర్థాలను జాతీయ రహదారి పక్కన వేయడంతో రహదారి డంపింగ్ యార్డ్‌లా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారిని సుందరీకరణ చేయాలని పలు సమావేశాల్లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు. అత్యధికంగా వీఐపీలు, వివిఐపీలు సంచరించే ఈ రహదారి సుందరీకరణ చేపట్టాలని, వంతెనలపై ప్లాట్ ఫామ్ పునఃర్నిర్మించి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జాతీయ రహదారుల సంస్థకు లేఖ రాశారు. యార్లగడ్డ లేఖకు సానుకూలంగా స్పందించిన జాతీయ రహదారుల సంస్థ వంతెనల పై ప్లాట్ ఫామ్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించింది. కేసరపల్లి ఏలూరు కాలువ పై ఉన్న వంతెన ప్లాట్ఫారం నిర్మాణ పనులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ కాంట్రాక్టర్కు పలు సూచనలు ఇచ్చారు. ఇదే దారిలో విజయవాడ వెళుతున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ ఆగి కారు దిగివచ్చి కార్మికులు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారికి పూర్వపు శోభ సంతరించుకునేలా చేస్తున్న యార్లగడ్డ ను ఆయన అభినందించారు.

# కాంగ్రెస్ అంటే.. అంత భయమేల...!

### కూటమి ప్రభుత్వానికి సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు సూటి ప్రశ్న



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రుల రాజధాని అమరావతి అంటూ చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని తమ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి గృహనిర్భంధంతో తేటతెల్లమైందని సీడబ్ల్యూసీ సభ్యులు, ఏపిసీసీ పూర్వ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమరావతి పనుల పరిరక్షణ కోసం పీసీసీ అధ్యక్షురాలు నియమించిన కమిటీ రాజధానిలో పర్యటించేందుకు సిద్ధం కావడం, అనంతరం జరిగిన పరిణామాలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి రాజధాని అందరిదీ అని కూటమి నేతలు ప్రకటించిన తరుణంలో తమ పార్టీ వారిని మాత్రమే ఎందుకు నిర్భంధిస్తున్నారని ప్రశ్నించారు. వేలాది కోట్ల రూపాయల నిర్మాణ పనులు జరుగుతున్న పరిస్తితుల్లో పనుల్లో నాణ్యత, పారదర్శకత పరిశీలించే హక్కు ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా వైయస్ షర్మిలాకు లేదా అని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణ పనుల్లో అవినీతి జరుగుతోందని ఇటీవల కొన్ని ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో నిజం ఉండబట్టే తమ పార్టీ బృందాన్ని క్షేత్రస్థాయి పర్యటనకు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం అవినీతి పనులు చేసిందంటూ నిందించి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం కూడా అదే అవినీతిని నమ్ముకుని పాలన సాగిస్తోందని మండిపడ్డారు. గన్నవరంలోని షర్మిల నివాసాన్ని పోలీసులు చుట్టిముట్టి ఆమెను బయటకు రానీయకుండా పెద్ద సంఖ్యలో కాపలా కాయడం వెనుక ఏదో కుట్రకోణం ఉందనిపిస్తుందని రుద్రరాజు అనుమానం వ్యక్తం చేశారు. ఆంధ్రరత్న భవన్‌పై బీజేపీ నేతలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో రిటైనింగ్ వాల్ గోడ కూలి ఎనిమిది మంది భక్తులు చనిపోవడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందన్నారు. ఈ ఘటనతో దేవస్థానంలో ఇంజనీరింగ్ విభాగం చేస్తున్న పనుల్లో అవినీతి కోణం బయటపడిందన్నారు. సనాతన ధర్మం అంటూ ప్రచారం చేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాటలు నమ్మి సనాతన ధర్మ పరిరక్షణ కోసం వెళ్ళిన భక్తులు దేవాలయానికి వెళ్లిన భక్తులు మృతి చెందడంతో పవన్‌కల్యాణ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వాలు మూఢభక్తి వైపు పయనించేలా చేస్తున్నాయన్నారు. అప్పన్న ఆలయంలో జరిగిన ఘటనలో మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 25లక్షల నష్టపరిహారం పెంచి కోటి రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

### బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ కృష్ణ భగవాన్ జీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతికి లక్ష కోట్ల అభివృద్ధి పునఃనిర్మాణం కోసం ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన అమరావతిని సందర్శించనున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ కృష్ణ భగవాన్ జీ అన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరపేటలో భవ్యమైన జన సమీకరణ కార్యక్రమానికి రూపకల్పన చేసేందుకు బీజేపీ వెస్ట్ ఇంచార్జ్ కృష్ణ భగవాన్ జీ, జిల్లా కార్యదర్శి నున్న కృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దిశానిర్దేశం చేస్తూ మండల అధ్యక్షుడు లావిన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ గాయత్రి, సెక్రటరీ డివిడి ప్రసాద్, విజయ్, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొని సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి పట్ల ప్రధాని మోదీ మద్దతు, అమరావతిని అభివృద్ధి తలపెట్టిన సంకల్పం ఈ సమావేశానికి ప్రేరణగా నిలిచింది. ఈ ప్రజా చైతన్య సదస్సు, కేంద్ర మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి దిశగా పెనుమార్పులు తెచ్చే దిశగా నడుస్తున్నదని నాయకులు ధీమాగా వ్యక్తం చేశారు.

## 13, రాకెట్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**పెడన, మేజర్ న్యూస్ :** అక్షయ తృతీయ సందర్భంగా, వేసవికాలం కావడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 13, రాకెట్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో స్థానిక బంగ్లా స్కూల్ సమీపాన పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆ మిత్ర బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ వేసవకాలం సందర్భంగా అక్షయ తృతీయ రోజున ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం తమ మిత్ర బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేగాక ప్రజాహిత కార్యక్రమాలు మునుముందు అనేకం తమ మిత్రబృందం ఆధ్వర్యంలో చేపట్టపోతున్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు ఆ మిత్రబృందం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ, టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బండి రామకృష్ణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రథసారథి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణమాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు కృషి చేయాలని పవన్ కళ్యాణ్ తెలిపారని రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు చేయూతనిస్తానని దీర్ఘకాలిక సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తేవాలని పవన్ కళ్యాణ్ సూచించినట్లు రామకృష్ణ తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మీ ఆశీస్సులతో అధికారులను సమన్వయపరచుకొని అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తానని తనపై చూపిన ఆత్మీయత అభిమానం కలకాలం నిలిచేలా అందరూ మెచ్చేలా నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పవన్ కళ్యాణ్ కు మాట ఇచ్చినట్టు బండి రామకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతానన్నారు. తన నియామకానికి సహకరించిన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఉమ్మడి కృష్ణాజిల్లా టీడీపీ బీజేపీ జనసేన ప్రజా ప్రతినిధులకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## బికనీర్‌లో బడే ప్రభాకర్‌కు ఘన సన్మానం

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)జాతీయ ఉపాధ్యక్షుడు 'పెన్ యూనియన్' నాయకుడు బడే ప్రభాకర్‌ను రాజస్థాన్ స్టేట్ బికనీరులో ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశాల్లో ఘనంగా సన్మానించారు. అటు మీడియా రంగంలో, ఇటు సంఘపరంగా సామాజిక సేవలలో విశేష సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ప్రభాకర్ ను ఎన్ యూ జే (ఐ) జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, మహిళా కన్వీనర్ అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయ రీతిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర సంఘ నాయకులు భవాని జోషీ, శ్యామ్ మారు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత, గరికపాటి వెంకట సాంబశివ రావు(శివ), బీడీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి జాతర ప్రారంభం





**బంటుమిల్లి మేజర్ న్యూస్:** మండలం నాగేశ్వరరావు పేట గ్రామంలో గ్రామదేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం వేడుకలు భాగంగా ఐదు రోజులు జాతర మహోత్సవాలు ప్రారంభించారు. మొదట రోజు బుధవారం నాడు జాతర మహోత్సవాన్ని ప్రారంభించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పూజా కార్యక్రమాల పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ ఐదు రోజులు కార్యక్రమాల్లో రకరకాల వేషధారణలతో గ్రామం పురవీధుల్లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఊరేగించడం జరుగుతుంది. ఐదో రోజున భక్తుల మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కమిటీ నెంబర్లకు గ్రామ పెద్దలకు ప్రజలకు చిన్న పెద్దలకు ఈ ఐదు రోజుల జాతరలో కార్యక్రమాలకు ఏ ఇబ్బందులు పడకుండా అందరూ సహాయ సహకారాలతో ముందుకు వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అందరిని కోరారు. అంతేకాకుండా ఏమైనా సమస్యలు ఉంటే నా దగ్గరకు రండి సమస్యలు పరిష్కరిస్తానని అంతేగాని జాతరలో విభేదాలు పోయి గొడవలు పడొద్దు మంచిగా ఈ జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఇంకోసారి మరి కోరుతున్నానని తెలియజేశారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఇత్తడి తొడుగుల బహుకరణ



**పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని జుజ్జువరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మూడు ప్రధాన ద్వారములకు గ్రామానికి చెందిన జన్ను శోభన్ బాబు-వీర విజయ కుమారి దంపతులు 75 వేల రూపాయల విలువగల ఇత్తడి తొడుగులను చేయించి బహుకరించారు. స్వామివారి ప్రధాని ద్వారం, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ద్వారం, అంతరాలయ ద్వారములకు శోభన్ బాబు దంపతులు 58 కిలోల వెండి తొడుగులను అందించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు శోభన్ బాబు దంపతులను శేష వస్త్రముతో సత్కరించారు. ఆలయ అర్చకులు సత్యనారాయణాచార్యులు ఆ దంపతులకు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కొండ మేస్త్రి, వత్తుమిల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన గ్రామంలోని విద్యార్థులకు నగదు బహుమతులు





**పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో గ్రామంలోని దాతలు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. పామర్రు మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో 2024-2025 సంవత్సరంలో గ్రామానికి చెంది ప్రభుత్వ కళాశాల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందించారు. గ్రామానికి చెందిన వీరమాచినేని వెంకటేశ్వరరావు- రాధారాణి దంపతులు సుమారు 30వేల రూపాయల నగదును విద్యార్థులకు అందించి గ్రామస్తుల ప్రశంసలు పొందారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 800కు పైగా మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు, అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వీరితోపాటు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 578 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జమీగొల్వేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.రుధ్వ ను కూడా అభినందించి నగదు బహుమతిని అందించారు. ఈ నగదు బహుమతులను పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దచేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు వీరమాచినేని వెంకటేశ్వరరావు రాధా రాణి దంపతులు, జమీగొల్వేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, ముదునూరు శివకృష్ణ, కాంద్రు యేసురత్నం, మిక్కిలినేని పండు బాబు, ప్రభాకరరావు, డొక్కు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిద్దిల అశోక్ కుమార్, దాము తదితరులు పాల్గొన్నారు.

# ఆకుమర్రు పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం వితరణ

## లంకి శెట్టి దంపతులు లక్ష విరాళం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆడపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గూడూరు మండలం ఆకుమరు గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూలును హైస్కూల్ స్థాయికి పెంపు చేయడం అభినందనీయమని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం బాలాజీ, వనజ దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచ్ గోపి నాగబాబుకు, గ్రామ పెద్దలకు నగరంలో వారి నివాసంలో అందజేశారు. తమ పూర్వీకుల గ్రామమైన ఆకుమర్రు గ్రామంలో విద్యకు ప్రాధాన్యమిస్తూ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బాలాజీ అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి నియోజకవర్గ ప్రజల పరిధిలో ఎక్కడ ఏ అవసరం ఉందో అక్కడ గుర్తించి ప్రజా వసరాలు తీర్చినప్పుడు వారి గుండెల్లో పదికాలాలు పదిలంగా ఉంటారన్నారు. కృత్తివెన్ను మండలం నుండి ముత్యాల రాజు ఐఏఎస్ అధికారిగా ఎదగడం ప్రభుత్వ పాఠశాలల వల్లే సాధ్యమైందని బాలాజీ అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన లంకిశెట్టి బాలాజీ కుటుంబ సభ్యులు నేడు తమ గ్రామంలో పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలను కేటాయించడం అభినందనీయమని గోపి నాగబాబు అన్నారు. గ్రామ మాజీ వీ ఆర్వో లంకిశెట్టి సాయిబాబు, తాడేపల్లి రమేష్,రామాంజనేయులు, బాబు, ఎస్బిఐ లీలా ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రధాని పర్యటనకు భారీగా జన సమీకరణ చేయండి

**తోట్లవల్లూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** ఈ నెల 2న జరగనున్న ప్రధాన మంత్రి మోడీ పర్యటన విజయవంతం చేయాల్సిందిగా పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో గల కళ్యాణ మండపంలో పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి పనుల పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడం ద్వారా విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గం పరిశీలకులు, సాగర్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ పెద్ద స్థాయిలో జన సమీకరణను చేయటం ద్వారా మన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఉన్న బలాన్ని చూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బీజేపీకి చెందిన నాయకులు కూడా ఈ కార్యక్రమంలో చొరవ చూపి జన సమీకరణకు కృషి చేయాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రత్యేకంగా నియమితులైన మాజీ శాసన మండలి సభ్యులు వద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను ఈ నియోజకవర్గానికి ప్రత్యేకంగా జన సమీకరణ ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు విచ్చేశానని, ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శనివారపు కృష్ణ సుమన్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## రసూల్ ఘోరి తండ్రికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు రసూల్ ఘోరి తండ్రి యాసిన్ ఘోరీని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం కలిసి పరామర్శించారు. ఇటీవల యాసిన్' ఘోరి అనారోగ్యానికి గురై విజయ వాడలో గుండె ఆపరేషన్ చేయించుకుని క్రమంగా కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ ఆయన ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సాధారణ జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మోపిదేవి ద్వారకానద్, మత్తి రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ అర్షద్, కమాల్, మహ్మద్ గయాజ్, సయ్యద్ రఫీ, సయ్యద్ జహీర్, కరీమ్ తదితరులు ఉన్నారు.

### టీడీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు టీడీపీ నాయకులు మోర్ల ప్రసాద్, చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మోర్ల శివలను బుధవారం పరామర్శించారు. మోర్ల ప్రసాద్ భార్యా, రాంబాబు, శివల మాతృమూర్తి మోర్ల మల్లీశ్వరి కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతి చెందారు. కాగా రమేష్ వారి ఇంటికి వెళ్ళి తొలుత మల్లీశ్వరి చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. అందరినీ పలకరించి పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కట్టుకున్న భార్యా, జన్మనిచ్చిన తల్లి లేని లేటు పూడ్చలేనిదన్నారు. అందరూ మనోధైర్యంతో ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు కొండంత ధైర్యం ప్రసాదించాలని కోరారు. ఆయన వెంట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానద్, మత్తి రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ రసూల్ ఘోరీ, అబ్దుల్ అర్షద్, కమాల్, మహ్మద్ గయాజ్, సయ్యద్ రఫీ, సయ్యద్ జహీర్, కరీమ్ తదితరులు ఉన్నారు.

# విలేకరులపై అక్రమ కేసులు తొలగించాలి

## ఏసీపీ తిలక్‌కు జర్నలిస్టు సంఘాల వినతి



**నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలంలో ప్రజాశక్తి విలేఖరిగా పనిచేస్తున్న షేక్ లాల్ అహ్మద్ గౌస్ పై అక్రమంగా కేసు నమోదు చేయటం దుర్మార్గమైన చర్యని పలువురు విలేకరులు ఆరోపించారు. నందిగామ ఏసీపీ తిలక్‌ను బుధవారం నందిగామ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు పలువురు జర్నలిస్టులు జరిగిన సంఘటనపై ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ ఈనెల 24న మహారాష్ట్ర నుంచి విజయవాడ వైపు ఉల్లిపాయలోడు వెళుతున్న క్రమంలో జుజ్జూరు గ్రామంలో ఆరోజు రాత్రి కొంతమంది యువకులు డ్రైవర్ పై విచక్షణ రహితంగా దాడి చేసి లారీని కూడా ధ్వంసం చేశారు. మరుసటి రోజు 25వ తారీఖున సదరు లారీ డ్రైవర్ భాష స్థానిక ప్రజాశక్తి విలేకర్ లాల్ అహ్మద్ గౌస్‌కు వివరించాడు. జరిగిన విషయాన్ని భాషకు జరిగిన అన్యాయాన్ని వార్త రూపంలో పేపరులో ప్రచురించారు. దీన్ని సహించలేని యువకుడు నేరుగా ప్రజాశక్తి రిపోర్టర్ లాల్ అహ్మద్ గౌస్ కుఫోన్ చేసి నీ కుటుంబాన్ని నిన్ను అంతు చూస్తామని బెదిరించినట్టు వివరించారు. మరుసటి రోజు కంచికచర్లలో పని ముగించుకుని 25 వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో జుజ్జూరు వెళుతున్న క్రమంలో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వారు కొంత మంది తన ద్విచక్ర వాహనాన్ని అడ్డగించి ఇష్టానుసారంగా తిట్టడమే కాకుండా అతని బెదిరించారు. దీంతో సదరు ప్రజాశక్తి రిపోర్టర్ జరిగిన విషయాన్ని నందిగామ రూరల్ సిఐ చౌహాన్ వీరులపాడు ఎస్ఐ అనిల్ కు ఫిర్యాదు చేశారు. సదరు ఇచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకోకుండా ఎవరైతే ఫోన్ చేసి బెదిరించాడో అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ప్రజాశక్తి రిపోర్టర్ పై కేసు నమోదు చేయటం సరైన పద్ధతి కాదు అన్నారు. నందిగామ నియోజవర్గంలో ఎప్పుడూ లేని విధంగా వర్కింగ్ జర్నలిస్టులపై కేసులు నమోదు చేయించడం ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు. పేదల పక్షాన వార్తలు రాస్తే తప్పుడు కేసులతో బెదిరించాలని చూడటం మంచి పరిణామం కాదన్నారుదీనిపై ఏసీపీ తిలక్ మాట్లాడుతూ ఈ ఘటనపై అన్ని రకాలుగా విచారించి సదరు రిపోర్టర్ కి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జాతీయ నాయకులు దర్మేంద్ర సింగ్, రాష్ట్ర నాయకులు మీరా హుస్సేన్, ఆకుల వెంకటనారాయణ, రవి శేఖర్, సురేష్, ఐలపోగు రవి కుమార్, పత్తిపాటి వాసు, అమర ఉదయభాస్కర్, గోపిశెట్టి వరప్రసాద్, నాగుల్ మేరా,షాన్ భాష, ఖుద్దు, కేసర వెంకటరత్నం, చంద్, బాబు, ముస్తఫా, పలువురు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హంస మొవ్వ యూనిట్ అధ్యక్షులుగా రామాంజనేయులు



**మొవ్వ (ఏప్రిల్ 30) మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అడ్మినిస్ట్రేషన్ హెల్త్ సర్వీసెస్ అసోసియేషన్ మొవ్వ యూనిట్ అధ్యక్షులుగా కే రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏపీ మెడికల్ అడ్మినిస్ట్రేషన్ హెల్త్ సర్వీసెస్ అసోసియేషన్ మొవ్వ యూనిట్ సమావేశం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఆరవపాల్ ముఖ్య అతిధిగా పాల్గొని మొవ్వ యూనిట్ ను ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శిగా కొల్లి విజయకుమారి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎల్ రత్నకుమారి, ఉపాధ్యక్షులుగా డి వసుంధర, సంయుక్త కార్యదర్శిగా జె ఏడుకొండలు, బాపమ్మ,మహిళా కార్యదర్శిగా డి శ్రీలక్ష్మి, కోశాధికారిగా వి కృష్ణవేణి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన హంస అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వై శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి పివి రమణ విజయవాడ సిటీ అధ్యక్షులు జే సరోజిని జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ వనిత కే ఏ ఎల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కార్యక్రమానికి భారీగా పాల్గొనున్న బీజేపీ శ్రేణులు



**నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన పనుల లక్ష కోట్ల అభివృద్ధి పనులు కై విచ్చేయుచున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కూటమి నేతలు అందరూ వేలాదిగా తరలిరావాలని పలువురు వక్తలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఇన్చార్జి నర్సింగ్ రావు, నందిగామ ఇన్చార్జి మాదల రమేష్. కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, జనసేన ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి. ప్రజలందరూ తరలిరావాలని ఈ సందర్భంగా కోరారు. మండల అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పంట వ్యర్ధాలను తగలబెడితే కలిగే హానిపై అవగాహన

**గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రములలో పంట వ్యర్ధాలను తగలబెట్టడం వలన భూసారానికి పర్యావరణానికి కలుగు హానిపై అవగాహన కార్యక్రమం అనేది చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పంట వ్యర్ధాలను తగలబెట్టడం వలన నేలలో పోషకాలు నశిస్తాయి, భూమిలోని సేంద్రియ కర్బనం తగ్గిపోతుంది, నేలలోని ఉపయోగకరమై మొక్క ఎదుగుదలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించడం, నేల యొక్క స్వభావం పూర్తిగా నిర్జీవం అయిపోతుంది, నేలలో తేమను నిలుపుకునే శక్తి తగ్గడం జరుగుతుంది, నేలలో ఆమ్లగుణం పెరుగుతుంది, పర్యావరణ కాలుష్యం పెరిగి ఆరోగ్యానికి అందరికీ ముప్పు అనేది వాటిల్లుతుంది అని మండల వ్యవసాయ అధికారిని యడవల్లి రజని రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. గ్రామ పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల వాట్సాప్ గ్రూప్‌లో, మీటింగ్స్ ద్వారా, మైకులలో పంట వ్యర్ధాలను తగలబెట్టడం వల్ల జరిగే నష్టాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది.

### ఎలాంటి ఇబ్బందులు లేకుండా..

## పీఎం పర్యటనకు ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)



సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గ దర్శకాలకు అనుగుణంగా, మంత్రివర్గ కమిటీ సూచనలు తదితరాల ఆధారంగా చేస్తున్న పనులు ఏ దశలో ఉన్నాయో పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు రానున్నారని.. విజయవాడ అర్బన్ పరిధిలోని మూడు నియోజకవర్గాల నుంచి దాదాపు 20 వేలు మంది చొప్పున కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. అదేవిధంగా తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుంచి వచ్చే వివిధ రంగాలకు చెందిన వారికి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ప్రత్యేకంగా నియమించిన లైజనింగ్ అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఎక్కడికక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నోడల్ అధికారులు, ప్రోటోకాల్ లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు, హోటల్ లైజనింగ్ అధికారులు తదితరులు ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలుకొండలో షార్ట్ సర్క్యూట్ వల్ల 15 ఎకరాల గడ్డివామి దగ్ధం





**నందివాడ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలో పశు గ్రాసం కోసం నిల్వ ఉంచిన వరిగడ్డి వామీ షార్ట్ వల్ల బుధవారం దగ్ధమైంది. ఈ షార్ట్ సర్క్యూట్ వల్ల మీగడ రాఘవరావు అనే పాడి రైతుకు 3 లక్షల వరకు ఆస్తి నష్టంజరిగింద అని సమాచారం. ఈ సమాచారాన్ని అందుకున్న సూర్య విలేఖరి ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేయగా ఫైర్ ఇంజన్ రాగా అప్పటికే గడ్డివామి పైభాగం మొత్తం కాలిపోయింది. దీనిని గమనించిన ఫైర్ ఇంజన్ వారు దీనిని మొత్తం పూర్తిగా మంటలు ఆర్పాలంటే మ్యాన్ పవర్ గాని,మిషన్ పవర్ గాని కావాలన్నారు. అందుకు పాడి రైతు పూర్తి కాలి పోయింది కదా మంటలు ఆర్పునవసరం లేదులే ఏదైనా గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా గ్రామ ప్రజలకి మేమున్నామని భరోసా ఇచ్చి అగ్నిమాపహ వాహన అధికారులకు మీఘడ రాఘవరావు అనే పాడి రైతు రాతపూర్వకంగా లేఖరాసి ఇచ్చారు.

### గన్నవరం ప్రాంతం అభివృద్ధిలో

## మరో ముందడుగు



**గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** గన్నవరం పట్టణ అభివృద్ధి పనులలో భాగంగా, గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులుగా ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించబడ్డాయి. గతంలో ఈ రోడ్ వెడల్పు కేవలం 50 అడుగులు మాత్రమే ఉండగా, ఇప్పుడు 100 అడుగుల వెడల్పుతో విస్తరించబడి ప్రజలకు గణనీయమైన ప్రయోజనం కలిగించనుంది. ట్రాఫిక్ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ఇది బలమైన పునాది కాబడుతుంది. గన్నవరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని స్థాపించేందుకు కార్యాచరణ ప్రారంభించబడింది. కొత్త విగ్రహం అధునాతన రూపకల్పనతో, సాంస్కృతిక ప్రాధాన్యతతో కూడినదిగా ఉంటుంది. అదేవిధంగా, గతంలో డ్రైనేజీ, రోడ్ మార్జిన్ మధ్యలో ఉన్న మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను సంబంధిత రాజకీయ పార్టీ నాయకుల సహకారంతో, తహసీల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద రోడ్డు మధ్య డివైడర్‌పై గ్రాండ్ గా, ప్రాముఖ్యతనిచ్చే రీతిలో పునఃస్థాపన చేయాలని నిర్ణయించబడింది. ఇది ప్రజలకు మరింత గౌరవాన్నీ, గౌరవనీయుల సేవలను గుర్తు చేసేలా ఉంటుంది. ఇదిలా ఉండగా, గన్నవరం గ్రామాన్ని ఒక మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు, పచ్చని మొక్కలు, సుందర వాతావరణంతో ఆహ్లాదకరమైన పరిసరాలను కల్పించేందుకు శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ అభివృద్ధి చర్యలతో గన్నవరం ప్రాంతం అభివృద్ధిలో మరో ముందడుగు వేస్తున్నది.

# దేవినేని ఇంట పెళ్లిసందడి

**అంగరంగ వైభవంగా మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుని వివాహం**

**నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు వేంచేసిన అతిరథమహారథులు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కృష్ణాజిల్లా మండల కేంద్రమైన కంకిపాడులోని అయాన కన్వెన్షన్ సెంటర్లో జరిగిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు నిహార్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు నిహార్- నర్మదలను ముఖ్యమంత్రి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే అయాన కన్వెన్షన్ సెంటర్ కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సతీమణి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు







వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ





మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, రాష్ట్ర రహదారులు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ప్రభుత్వ విప్ యార్లగడ్డవెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏలూరు రేంజ్ ఐజి జీవిజి అశోక్ కుమార్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, అవనిగడ్డ, పెనమలూరు, గుడివాడ, పెడన, పామర్రు, మైలవరం, విజయవాడ తూర్పు, జగ్గయ్యపేట శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వసంత కృష్ణ ప్రసాద్, గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మాజీ మంత్రులు కె ఎస్ జవహర్ కామినేని శ్రీనివాస్ చంద్రమోహన్ రెడ్డి, పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఉయ్యూరు ఆర్డిఓ హేలా షారోన్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## దేవినేని వివాహ వేడుకలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య





**నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** కంకిపాడు అయన కళ్యాణ మండ పంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై కుటుంబ సభ్యులతో నూతన వధూవరులు నిహార్ నర్మదల ను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బండి రామకృష్ణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు చిరంజీవి దేవినేని నిహార్ వివాహం బుధవారం చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రీ సాయి నర్మదాతో జరిగిన సందర్భంగా కంకిపాడు కళ్యాణ వేదిక వద్ద నూతన వధూవరులను మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి, కృష్ణ జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు ఆశీర్వదించారు.

## తెలంగాణ సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు రేంజ్ ఐజిపి, జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కంకిపాడులో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఏలూరు రేంజ్ ఐజిపి శ్రజి.వి.జి.అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



## నగర పరిశుభ్రతపై రాజీలేదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** నగర పరిశుభ్రత పై రాజీ పడేది లేదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, రామవరప్పాడు రింగ్, నేషనల్ హైవే ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, సంబంధిత అధికారులు ప్రతి రోజు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేయడం, అనధికారికంగా వ్యర్థాలు పడేయడం వంటివి నివారించాలని హెచ్చరించారు. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999